జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 17 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 101 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : గద యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మోడీకి అత్యుత్తమ పురస్కారం

న్యూఢిల్లీ, జూన్16 (ప్రజాజ్యోతి): సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో

మిగతా1 2లో..

## సివిల్ దుస్తుల్లో అధికారిక విధులు

### దీనిని అంగీకరించలేమన్న సుప్రీం

న్యూఢిల్లీ,జూన్16(ప్రజాజ్యోతి): సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు

మిగతా 2లో..

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

### సరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం

రైతునేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రంగారెడ్డి,జూన్16(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు.

మిగతా 2 లో..



# నేటినుంచే రైతుభరోసా

### రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

### ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు

### సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్,జూన్16(ప్రజాజ్యోతి): తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు

మిగతా 12 లో..



# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా..

### రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?

- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- ఎన్ని కేసులు పెట్టినా ఆభయపడేది లేదు
- ఇప్పటికే 14 కేసులు.. మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్





హైదరాబాద్ జూన్16 : అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత

మిగతా 2 లో..

# రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలలో పూర్తి స్థాయి వసతులు

### కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధంచేయండి

### అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

### అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని ఆదేశం



హైదరాబాద్,జూన్16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో

మిగతా 2 లో..

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

### పొంగులేటి వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ అసహనం

హైదరాబాద్,జూన్16(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు

మిగతా 12 లో..

## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

### ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

### విచారణ వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్, జూన్16: తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళీనాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం

మిగతా 12 లో..

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్16(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మ్యూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మ్యూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మ్యూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మ్యూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మ్యూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా..

మొదటిపేజీ తరువాయి..

మాత్రాన ప్రజల తరపున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉ ంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉ ంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేదు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ÷ల్ ఇటు మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉ ంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేదు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్టాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్టాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి.

తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.



అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్.

# మోడీకి అత్యుత్తమ పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

# సివిల్ దుస్తుల్లో అధికారిక విధులు

మొదటిపేజీ తరువాయి..

డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్షాలను ధ్వంసం చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు ఇలావున్నాయి. 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలలో పూర్తి స్థాయి వసతులు

మొదటిపేజీ తరువాయి..

సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉ ందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..




రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉ ంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉ ందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్బంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం.
అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.



# బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయండి

హైదరాబాద్,జూన్16(ప్రజాజ్యోతి): బిజెపి కార్పొరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 16 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ డబ్లి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన నందిపేట రాజయ్య తాను దివ్యాంగుడిని అని, తనకు 3 చక్రాల బండి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు కాగజ్ నగర్ పట్టణంలోని నజురుల్ నగర్ 2వ క్యాంపుకు చెందిన సుమ మల్లిక తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

వాంకిడి మండలం జైత్ పూర్‌కు చెందిన గోలే వెంకట్రావు తనకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం ఇచ్చారని జాబితాలో పేరు లేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగలు పర్ధాన్ కులమునకు చెందిన రైతులు తాము సాగు చేసిన భూమిని ఇతరులు ఆక్రమించినందున తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

బెజ్జూరు మండలం స లలుగుపల్లి గ్రామానికి చెందిన నిట్లూరి పార్వతి తనకు తాటిపల్లి శివారులో దళిత బస్తీలో ఇచ్చిన భూమిని కొలతలు చేసి హద్దులు నిర్ణయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామానికి చెందిన కూలీలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ గ్రామానికి చెందిన అమీనా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని తెలిపారు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు గ్రామపంచాయతీలలోని నర్సరీలు అటవీశాఖ నర్సరీలలో లక్ష్యసాధనకు అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉన్నాయని అధికారులు సమన్వయంతో కృషిచేసి లక్ష సాధన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# మా వాడ బోరింగ్‌ను బాగుపరచండి

## - స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 16 ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో గల ఎస్టి వాడలో నానవేణి రాజయ్య గల్లీలో గల బోర్ వెల్ గత కొద్ది రోజులుగా పాడైపోవడంతో గల్లీలో గల నిరుపేద కుటుంబాలు నీటి సమస్యతో రోజులు వెళ్లదీస్తున్న వైనం స్థానిక ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాని సమస్యపై మండల ఎంపీడీవోకు తమ నీటి సమస్యను తీర్చాలని వినతి పత్రం సమర్పించిన ఖిరిడి గ్రామపంచాయతీ ఎస్టీ వాడ స్థానికులు వీరికి సంఘీభావంగా తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని సతీష్ గౌడ్ సందర్భంగా మాట్లాడుతూ కిరిడీ గ్రామంలో గల బోర్వెల్‌ను తక్షణమే ఉన్నతాధికారులు పర్యవేక్షించి అక్కడున్నటువంటి సమస్యను తక్షణమే పరిష్కరించి ఆ నిరుపేద కుటుంబాలకు తాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో నానివేణి లక్ష్మి రేగళ్ల వెంకటేష్ నాగోసే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన క్రీడాకారిణికి సన్మానం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 16 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చంబారులో ఆసియా కప్ అత్య పత్య క్రీడల్లో బంగారు పతకం పొందిన క్రీడాకారిణికి జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు మే నెల 30 నుండి జూన్ 1 వరకు వెస్ట్ బెంగాల్లో జరిగిన సౌత్ ఆసియా క్రీడల్లో భారతదేశం తరపున పాల్గొని బంగారు పతకం సాధించిన గేడం సుహాసిని అభినందించిన జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నూరూ శాతం మొక్కలు నాటాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వన మహోత్సవం జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విరివిగా పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 69,55,268 మొక్కల నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే అన్ని శాఖలకు టార్గెట్‌లు కేటాయించామని, ప్రతి శాఖ లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లు, పాఠశాలలు, కార్యాలయాలు, రహదారుల ఇరువైపులా, ఇరిగేషన్ కాలువల వెంబడి ఖాళీ ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటేందుకు ముందస్తు చర్యలు తీసుకొని, సమీప నర్సరీల నుంచి అవసరమైన మొక్కలు సమకూర్చుకోవాలి అన్నారు. నాటిన ప్రతి మొక్కకు కంచె లేదా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మన ఊరూ-మన పచ్చదనం ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 8089 ఇళ్లకు ఆమోదం లభించిందని తెలిపారు. త్వరితగతిన మార్కౌట్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వందశాతం యూనిఫాంలు పంపిణీ చేయాలని, ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే స్కూల్‌కి హాజరు కావాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రై డే యాక్టివిటీలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీ సంరక్షణ అధికారి నాగిని బాను, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎండి బలరాం నాయక్‌ను కలిసిన రివల్యూషన్ యూత్..



**మందమర్రి, జూన్ 16 (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ సిఎండిని కలిసిన రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్ ఉపాధ్యక్షుడు అక్బర్‌లు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వేదికగా సిఎండి బలరాం నాయక్ ను కలిసి సీనియర్ పాత్రికేయులు మునీర్ విగ్రహం ఏర్పాటు అలాగే గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలనీ కోరారు. కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ అధ్వర్యంలో అందించాలని కోరారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్‌లో మునీర్ అబిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అనిల్ భగత్ అక్బర్ లు తెలిపారు. బండ కింద బ్రతుకులకు భరోసా ఇచ్చిన మునీర్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని సింగరేణి చరిత్రలో మునీర్ ప్రజల హృదయాలో సజీవంగా ఉంటారని, సీనియర్ పాత్రికేయులు మునీర్ జర్నలిస్టులకు ఆదర్శం అని బలరాం నాయక్ అన్నారు. యూత్ సభ్యులు ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ తదితరులు ఉన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన సందర్భంగా నిర్మల్‌లోని బాలసదనం శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రం

## వృద్ధాశ్రమంలలో అన్నదానం





**ఖానాపూర్ జూన్ 16(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ జన్మదినం సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడాల గంగా నరసయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు మధిరె సత్యనారాయణ ల ఆధ్వర్యంలో సోమవారంనిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ లోగల బాలసదనం శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో అదేవిధంగా నిర్మల్ పట్టణంలోని వృద్ధ ఆశ్రమాలలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా రెండు చోట్ల వేరువేరుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ సందర్భంగా బాలసదనంలో మానసిక వికలాంగులకు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం తో పాటు పాలు పండ్లను పంపిణీ చేయడం జరిగింది వృద్ధులచే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఆశీర్వాదంతో పాటు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వృద్ధ అమ్మలు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఆశీర్వదించారు ఇందులో శాంతినికేతన్ దివ్యాంగుల పాఠశాల సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ బండారి రమేష్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వకుళలా రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు సాయి ప్రసాద్ రేఖ ప్రవళికలు పాల్గొన్నారు అదే విధంగా వృద్ధ శ్రమంలో ఇంచార్జ్ గడ్డం రాము ఏఎన్ఎం అనురాధ మల్టీ డస్మిన్ వర్కర్స్ నగేష్ నితిన్ యశోద తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో యోగా దినోత్సవ కార్యక్రమాలు..



**మందమర్రి , జూన్ 16 ( ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా సోమవారం నుండి శనివారం వరకు సింగరేణి సిఎండి బలరాం నాయక్ అదేశాలతో ఆరు రోజుల పాటు యోగా డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏరియా జిఎం జి. దేవేందర్ తెలిపారు. యోగా దినోత్సవం సందర్భంగా సోమవారం మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ అందరికి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి దినం ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. పోటీ ప్రపంచంలో ఏదైనా సాధించాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. సింగరేణి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి వి రమణ డి జి యం, సివిల్ రాము నాయక్, ఐఇడి, ఎస్ఇ(ఐ ఇ) కె.కిరణ్ కుమార్,డి వై పియం ఆసిఫ్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఐటి, డి వై మేనేజర్ రవి మరియు జి ఎం కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వేగంగా పరిష్కరించాలి

## - కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (ప్రజాజ్యోతి) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 16 :** భూభారతి రెవిన్యూ సదస్సులలో అన్ని సమస్య లకు పరిష్కారం లభిస్తుందని బజార్ హత్నూర్ డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బాలాన్ పూర్ మరియు.బంధ్రువ్ గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు వారికి ఉన్న ప్రతీ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించాలని, తహసీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యేవాటిని ఇక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. మా పరిధిలో పరిష్కారం కానీ వాటికీ పై అధికారులకి నివేదించి వారి ఆదేశాల మేరకు సమస్య లు తెరుస్తామన్నారు.వరాసతు, సాధాబైనామా, భూ పంపకాలు, వారసుల పట్టాలు, భుదాన్, సీలింగ్ తదితర మొదలయినా వాటికీ సంబంధం గల సమస్యలు, రైతుల చేళ్లకు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న దరఖాస్తులు ఇవ్వాలన్నారు.ఈ రోజు కొనసాగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పలువురు రైతులు నుండి (45) దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్ అధికారులుతెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్, డిటీ పవార్ హీరాలాల్, ఆర్ఐలు నూర్ సింగ్, మరియు రెవిన్యూ సిబ్బంది స్రవంతి.ఆశాతాయి.రమేష్. గౌతమ్.చైర్మన్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరుగా అభిలాష అభినవ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. ప్రజలకు ప్రభావవంతమైన సేవలందిం చడమే మన లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

## - బర్కత్పురాలో అక్షరాభ్యాసం



**ఖానా పూర్ జోన్ 16 (ప్రజాజ్యోతి) :** అమ్మ మాట అంగనవాడి బాటలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని బర్కత్పుర అంగన్వాడి కేంద్రంలో కొత్తగా కేంద్రంలో చేరిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వీట్లు తినిపించి సోమవారం అక్షరాభ్యాసం చేశారు నూతనంగా అంగన్వాడిలో చేరిన విద్యార్థులకు ఆర్యవైశ్య మహిళా సంఘం తరఫున అధ్యక్షురాలు గోలి పద్మజ పలకలు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి వరలక్ష్మి ఆయా పుష్పలతతో పాటు పిల్లల తల్లులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అక్షంతల భార్గవి మోప్మా రూప తదితరులు పాల్గొన్నారు

# మస్కాపూర్‌లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పుట్టినరోజు వేడుకలు



**ఖానాపూర్ జూన్ 16 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మస్కాపూర్ వాస్తవ్యులు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంధ్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులు మిఠాయిలు పంచుకున్నారు ఇందులో గ్రామ కమిటీ అధ్యక్షులు సాగర్ బా శెట్టి నరసయ్య గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థుల విదేశీ చదువులకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల జూన్ 16(ప్రజాజ్యోతి డివిజన్):** 2025 విద్యా సంవత్సరానికి (స్ప్రింగ్ సీజన్) గాను మైనారిటీ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించడానికి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఉన్న విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ నందు ఈ నెల 30 వ,తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60%మార్కులు,డాక్టరేట్ (పి హెచ్ డి) చేయాలనుకునే విద్యార్థులు పి.జి లో 60%మార్కులు ఉండి విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తులను జూలై 31వ తేదీలోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం,ఐడి ఓసి కాంప్లెక్స్ నందు సమర్పించగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇతర వివరములకు 8099059007 నెంబరు సంప్రదించాలని కోరారు.

## రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు





**దేవరకద్ర జూన్ 16 ప్రజా జ్యోతి** రైతుల సమస్యలు పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వము గ్రామాలలో భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఉప తాహసిల్దార్ దీపిక అన్నారు. మండల పరిధిలోని బలుసు పల్లి గ్రామాలలో సోమవారము అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు కూడా భూములకు సంబంధించి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వము భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉప తాహసిల్దార్ దీపిక, బల్సు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, రమేష్ రెవెన్యూ సిబ్బంది వారు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్



**దేవరకద్ర జూన్ 16 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామ వాస్తవ్యులు నిరుపేద కుటుంబానికి చెందిన కటిక కథల్ హుస్సేన్ కుమార్తె నిధ వివాహ సందర్భంగా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరిన వెంటనే జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ వెంటనే స్పందించి స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం సోమవారం దేవరకద్ర రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగే వివాహానికి హాజరై తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తుప్పుడు రవి,సాకలి వెంకటేష్,కురువ శివ యాదవ్,కుక్కల సాయిలు,నత్తి ఆంజనేయులు,సత్తి రెడ్డి, కుమ్మరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు

### అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్16** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన నిధికి రూ.50వేల వితరణ



**మల్దకల్ జూన్16(ప్రజాజ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన నిధికి గాను గట్టు మండలం బోయలగూడం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చంద్రశేఖర్ రెడ్డి,శారదమ్మల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సురేందర్ రెడ్డి దంపతులు సోమవారం రూ 50,000 దేవాలయానికి శాశ్వత అన్నదాన నిధికి విరాళం అందజేశారు.అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి దాతలకు దేవాలయ సిబ్బంది,అర్చకులు స్వామివారి శేష వస్త్రం,పుస్తకాన్ని బహుకరించారు.

## ప్రజావాణికి 55 ఫిర్యాదులు





**గద్వాల జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కంగార్ పేరుట కొనసాగుతున్న హత్యాకాండము వెంటనే ఆపాలి

### – శాంతి చర్చలు జరపాలి మావోయిస్టు పార్టీతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జమ్మి చెడు కార్తీక్



**జూన్ 16 గద్వాల (ప్రజా జ్యోతి)** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో, గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌరస్తా నందు ఆపరేషన్ కగార్ ఆపేయాలని, శాంతి చర్చల కమిటీ పిలుపు మేరకు గోడపత్రిక విడుదల చేయడం జరిగింది. మహా ధర్నా జూన్ 17న ధర్నా చౌక్ ఇందిరా పార్క్ హైదరాబాదులో జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున కదలాలని కోరుతూ ప్రజాసంఘాలు ఆపరేషన్ కాగారి పేట కొనసాగిస్తున్న హత్యాకాండము వెంటనే ఆపాలి.మావోయిస్టు పార్టీతో దశరధిగా శాంతి చర్చలు జరపాలి. ఆపరేషన్ కాగారి పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేసే పేరిట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు హత్యాకాండను కొనసాగిస్తుంది గత 17 నెలల్లో చంపి వేసిన దాదాపు 450 మందిలో మూడో వంతుకు పైగా ఆదివాసులే ఉన్నారు అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాశి వేయుట జరుగుతుంది. అక్కడి ప్రకృతి వనరులు ఖనిజ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు దారిదాతం చేయుట లక్ష్యంగానే ఈ హత్యకాండ సాగుతుంది మోస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి సహా 28 మందిని మే 21న చంపిన తర్వాత రెండవ రోజునే లాయరు లోహాలు ఖనిజాల కంపెనీకి 2.057 ఎకరాల అప్పగిస్తూ ఒక లక్ష 23,000 చెట్లను నరకడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇవ్వటం యాదృచ్ఛకం కాదు ఆదివాసులను అక్కడి నుండి తరిమి వేయటానికి అన్ని విధాల ప్రయత్నాల దాడిలో భాగంగానే ఈ యుద్ధం కొనసాగుతుంది అన్ని తరగతుల ప్రజల హక్కులపై మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు దాడిలో ఇది భాగమే అని అన్నారు. ఆపరేషన్ కాగారి పేట సాగుతున్న హత్యకాండను ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు ప్రగతిశీల మేధావులు కోరుతూనే ఉన్నారు మార్చి 24 2025న హైదరాబాదులో జరిగిన మేధావుల సమావేశంలో ఆపరేషన్ కాగాలను ఆపి శాంతి చర్చల ద్వారా మధ్య భారతంలో శాంతియుత వాతావరణం మేల్కొల్పాలని కేంద్ర ప్రభుత్వానికి మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి చేసింది ఈ ప్రయత్నాన్ని కొనసాగించడానికి జస్టిస్ బి చంద్రకుమార్ చైర్మన్గా శాంతి చర్చల కమిటీ ఏర్పడింది దీనికి స్పందనగా ప్రభుత్వంతో శాంతి చర్చలకు తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మార్చి 28న మావోయిస్టు పార్టీ ఒక ప్రకటన చేసింది అప్పటినుండి మరో నాలుగు ప్రకటనలు ఒక ఇంటర్వ్యూలో శాంతి చర్చల విషయంలో తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ప్రకటించింది శాంతి చర్చలకు సానుకూల వాతావరణానికి కాల్పుల విరమణ ప్రకటించి చర్చలలో ఆయుధాలతో సహా చర్చించుటకు బేసరత్తుగా శాంతి చర్చలకు తమ సంసిద్ధతను ప్రకటించారు. శాంతి చర్చల కమిటీ ప్రధాన ఉద్దేశం ప్రాణ నష్టం జరగకుండా చూడడం ఇరుపక్షాల సాయిధ దర్శనం అనేక సందర్భాలలో అమాయకులు బలవుతున్నారు ప్రాణం పోతే మళ్ళీ రాదు ఈ విధంగా ఎవరు చనిపోయిన బాధాకరమే సాయుధ ఘర్షణలో ఏ ఒక్కరు చనిపోకుండా చూడాలని అందుకు శాంతి చర్చలు ఒకటే మార్గమని ప్రభుత్వం శాంతి చేర్చాలకు ముందుకు వస్తే సాయిధ దర్శన నివారించి ప్రాణనష్టం నివారించవచ్చని మేము భావిస్తున్నాంప్రభుత్వం మావోయిస్టుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తే శాశ్వత శాంతి సాధ్యమని నమ్ముతున్నాం కేంద్రం ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వలన అనేకమంది చనిపోవుట పున సాగుతూనే ఉంది అంతేగాక రాజ్యాంగం చట్టాలకు వ్యతిరేకంగా ఆపరేషన్ కగారి పేరు జరుగుతున్న హత్యాకాండము ఆపనట్లయితే ఇది దేశంలో ఇతర ప్రాంతాలకు ఇతర ప్రజా సమూహాలకు విస్తరించే ప్రమాదం ఉంది అందువలన రానున్న ముప్పును గుర్తించి దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కర్తవ్యం ప్రజల పైన సమాజం పైన ఉన్నది. ఆదివాసులతో సహా మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్మూలించి ఆపరేషన్ ఆపి కాల్పుల విరమణ మోడీ ప్రభుత్వం ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘాలు నాయకులు జిల్లా కేంద్రం కృష్ణవేణిచౌకులో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో. టిపిఎఫ్, నాగన్న. రైతన్న సమితి గోపాల్ యాదవ్, గంజిపేట కోళ్ల అంజి, ప్రవీణ్, ప్రేమ రాజ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూన్ 16 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా సోమవారం ఆమె జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు .భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా యోగా వాక్



**మహబూబ్ నగర్ జూన్ 16 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** జిల్లా ఆయుష్ శాఖ ప్రోగ్రాం అధికారి డా .సురేష్ చౌహాన్ ఆధ్వర్యంలో సోమవారం యోగా వాక్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన యోగా వాక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.పి. వెంకటేష్ లు జెండా ఊపి స్పోర్ట్స్ స్టేడియం నుండి ప్రారంభించారు. స్పోర్ట్స్ స్టేడియం నుండి తెలంగాణా చౌరస్తా స్పోర్ట్స్ స్టేడియం వరకు నిర్వహించిన యోగా వాక్ లో ఆయుష్ శాఖ, రిటైర్డ్ ఉద్యోగులు, ఇంటర్మీడియట్ విద్య ఉద్యోగులు, విద్యార్థులు యువజన సంఘాల సభ్యులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యోగా వాక్ లో ఎల్.డి.ఎం. కల్వ భాస్కర్, జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఐ.ఎం. ఏ అధ్యక్షులు డా.రాం మోహన్, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ లు డా.ఎం.చంద్ర శేఖర్, డా.శ్రీమతి రూత్, డా పహీం, డా.ఆది శేషయ్య, పతంజలి యోగ సమితి అధ్యక్షులు కె.వెంకట రాముడు, ఎల్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం.. మహాదానం..



**దేవరకద్ర జూన్ 16 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రాంపండు అమృత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

## ఐజాలో భూభారతి రెవెన్యూ సదస్సు

### – రైతుల భూ సమస్య ఉన్నవారికి భూభారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం తీరానుంది



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 16:** భూభారతి సదస్సును ఐజ మండల కేంద్రంలో ప్రారంభించగా అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అల్లంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,కుమార్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది కాబట్టి ఇందులో భాగంగా గ్రామాలలో భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులు వారి సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు మీ యొక్క భూముల సమస్యలు ఏవైనా ఉంటే ఈ భూభారతి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజ రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ రీ ఓపెనింగ్


**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 16:** అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ పెటాలియన్‌లో వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని ఇన్చార్జి కమాండెంట్ ఎం జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అకాడమిక్ ఇయర్లో టెన్త్ క్లాసులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఇంచార్జి కమాండెంట్ ఎం, జయరాజు వారికి మెమొంటోస్ ప్రజెంటేషన్ అందజేయడం జరిగింది. కమాండెంట్ మాట్లాడుతూ..ఈ విద్యార్థులకు వెల్కం బ్యాక్ టు స్కూల్ శుభాకాంక్షలు తెలియజేశారు తదుపరి వారు నేటి బాలలే రేపటి పౌరులు,అన్ని దానాల్లో కన్నా విద్యా దానము చాలా గొప్పది అందుకని ఉపాధ్యాయులందరూ విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగా ట్రీట్ చేయాలంటూ సూచించారు,అదేవిధంగా తల్లిదండ్రులు మొదటి గురువులు కాబట్టి తమ పిల్లల పట్ల శ్రద్ధతో వారికి క్రమం తప్పకుండా స్కూలుకు పంపించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అమీర్ పాషా, అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాస్,రిజర్వు ఇన్స్పెక్టర్లు,ఇతర అధికారు,పాల్గొన్నారు.






## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

### – ప్రజావాణికి 112 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్ జూన్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అదికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి సి. ఈ. ఓ వెంకట రెడ్డి, డి.అర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 19న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 16 :** ఈనెల 19న హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ఈనెల 19న వి. హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు పెద్ద ఎత్తున సన్మానం చేయబోతున్నారని, తమకు సమాజంలో ప్రత్యేక గుర్తింపును తీసుకొని వచ్చి అనేక హక్కులను సాధించి పెట్టిన గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పట్ల కృతజ్ఞత భావంతో వికలాంగులు ఈ సన్మాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,వారికి చేయూతనందించాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకుల మీద ఉంది. కనుక మనలో జిల్లా మండల స్థాయిలో ఎదిగిన నాయకులు నాయకురాలు తక్షణమే తమ సొంత గ్రామాలలోని వికలాంగులను సమన్వయం చేసి వాహనం ఏర్పాటు చేసి వారిని పెద్ద ఎత్తున జాగ్రత్తగా హైదరాబాద్ కు తరలించాలని వివిధ మండలాలలో ఇన్చార్జులుగా కొనసాగుతున్న వారు ఫోన్లో ద్వారా తమ సొంత గ్రామాలలోని వికలాంగులను మాట్లాడి హైదరాబాద్కు తరలించే విధంగా అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలని మన అధినేత మంద కృష్ణ మాదిగ గారి మీద ఎంతో అభిమానంతో వికలాంగులు చేస్తున్న సన్మాన సభను విజయవంతం చేయాలని చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోర్నాల రాజేందర్ మాదిగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు బట్టువిజయకుమార్ మాదిగ. జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, మండల అధ్యక్షులు సిరిపంగ చంటి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఓనపకల కుమార్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు అంతడుపుల చందర్ మాదిగ, మరియు తదితరులు పాల్గొన్నారు. అరులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఆశయానికి మరోసారి ప్రాణం పోసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్. ఇల్లుల కళా సహకారం చేస్తూ గూడూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్. మురళి నాయక్ తేదీ 16 /6 /25 నియోజకవర్గం నేడు గూడూరు మండలం ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అధికారికంగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని పక్కా ఇంటి తో ఓ బీదవాడ జీవితం మారుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు చిరకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న వసతి కలలు కనే రోజు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదల కలల రాజధాని ఇందిరమ్మ రాజ్యం పునర్జీవించిందని ఆయన భావోద్వే గంగా అన్నారు అరులందరికీ ఇండ్లు మంజూరు చేస్తూ ఎవరు పక్కన పడిపోవద్దు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరిని పరిశీలించి నిజమైన అరులైన వారికి ఇల్లు అందేలా అధికార యంత్రాంగాన్ని రైతకంగా నియమిస్తున్నామని తెలిపారు. గూడూరు మండలాన్ని అభివృద్ధి కార్యక్రమాల రూపంలో మరిన్ని మౌలిక సదుపాయాలను తీసుకురావడానికి కృషి చేస్తున్నాను ఇదే ప్రారంభం ఈ మండలాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తాను గ్రామస్తుల సహకారంతో తప్పక ముందుకు వెళతాను నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజి లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని అరులకే మొదట ప్రాధాన్యం ఇస్తామన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు



**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ**

**- వరంగల్ తూర్పు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి**



**వరంగల్ సిటీ, జూన్16(ప్రజాజ్యోతి) :** పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు తాజాగా అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అరులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అత్యంత నిరుపేద అరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అరులైన ప్రతినిరుపేదకు తప్పని సరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అరులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవా లని, విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ అవుతాయని తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బిఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణ చందర్, ఓని స్వర్ణలత, ఫూర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామిరెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**- ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు-63 - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని,వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు చెందిన సమస్యలు-30,భూ సమస్యలు - 17, ఉపాధి కల్పనకు - 06, పెన్షన్ - 01,ఇతర శాఖలకు సంబంధించినవి - 09 దరఖాస్తుల స్వీకరించారు. వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,వివిధ జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏఓ,కలెక్టరేట్ సూపరింటెండెంట్, తహశీల్దార్లు,ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్లవీడులో అమ్మమాట

**- అంగన్వాడీ బాట కార్యక్రమం**

**- హాజరైన జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మల్లేశ్వరి**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 16 :** అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమం మల్లేశ్వరి మేడం ఆధ్వర్యంలో గొర్లవీడులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు 3 సం"లు నిండిన పిల్లలందరిని తప్పకుండ అంగన్ వాడిలో చేర్పించాలని కోరారు దీనిద్వార పిల్లలకు పోష్టికాహరంతో పాటు, మానసిక, శారిరక, మేధా అభివృద్ధి కై ఆట పాటలతో విద్య అందించడం జరుగుతుంది. దీని వల్ల పిల్లల మెదడు అభివృద్ధి జరుగుతుంది. అంగన్వాడీ లో ప్రవేటు స్కూల్ కి దీటుగా పిల్లలకి నర్సరి, ఎల్. కే.జీ యూ.కే.జీ, బుక్స్, ప్లే మెటిరియల్ అందించడం జరుగుతుంది. కాబట్టి అందరు 3 స"లు నిండిన పిల్లలను అంగనవాడికి పంపించగలరని కోరడం జరిగింది. అనంతరం సాముహిక అక్షరాభ్యాసాలు జరిపించడం జరిగింది. ఈ కార్యకమంలో సూపర్వైజర్ .సునీత సరోజన, కవిత, శారద, .లత, . మమత, . సుదేష్ -సుఖిలు (గ్రామ పెద్దలు, చెల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.







# ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా చుంచు ఐలయ్య



**భీమదేవరపల్లి జూన్ 16 ప్రజాజ్యోతి :** ఐ ఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా చుంచు ఐలయ్య భీమదేవరపల్లి నవతెలంగాణ విలేఖరి నియామకం అయ్యారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐ ఎఫ్ డబ్ల్యూ జె) అనుబంధ సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్రస్థాయి సమావేశం ఇటీవల హనుమకొండ లో జరిగింది . ఈ సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐ ఎఫ్ డబ్ల్యూ జే) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించారు. గతంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిన నాటి నుండి వ్యవస్థాపక సభ్యునిగా కొనసాగుతూ జర్నలిస్టుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడానికి తన వంతు బాధ్యతగా పని చేశారు. ఏపిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా 8 సంవత్సరాలు , తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. ఐలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవ పున్నయ్య లకు రాష్ట్ర నాయకత్వానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# 27 వసంతాల ఆనందోత్సవం - స్నేహితుల అపురూప కలయిక



**భీమదేవరపల్లి, మే 16 ప్రజా జ్యోతి :** 27 వసంతాల పూర్తి చేసు కొన్న పూర్వ విద్యార్థుల ఆనందోత్సవం మధ్య స్నేహితుల అపురూప కలయిక కనుల పండుగ జరిగింది. మండలం లోని ముల్కనూర్ లోని జెడ్పిహెచ్ఎస్ బాల, బాలికల పాఠశాల 1997- 98 సంవత్సర 10 వ, తరగతి విద్యార్థులు సోమవారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 27 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ ఒకే దగ్గరికి చేరడం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించుకొని నాడు పాఠశాలలో గడిపిన క్షణాలను మరొకసారి జ్ఞాపకం చేసుకొని ఆనందంగా గడిపారు. వివిధ ప్రాంతాలలో, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీర్వాదం తీసుకొని తన్మయం పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, కిషన్ రెడ్డి, రాంరెడ్డి, సమ్మయ్య, కృష్ణమూర్తి, సుశీల, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సొసైటీలో నామినేషన్ల పర్వం





**భీమదేవరపల్లి మే 16 ప్రజాజ్యోతి :** ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుల పదవీకై ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన వారిలో సొసైటీ ప్రస్తుత అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి తో పాటు, దొంగల చిన్న వెంకటరాజం, బొల్లంపల్లి కుమారస్వామి, కడారి ఆదమ్, గనవేన శ్రీనివాస్, కూన కనకయ్య, గుర్రాల భాస్కర్ రెడ్డి, మార్పాటి జైపాల్ రెడ్డి బోయినపల్లి రత్నాకర్ రావు, కాశిరెడ్డి వసంత, కంకల పద్మ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

# రమేష్ కుటుంభానికి ఎక్స్ గ్రేసియా చెల్లించాలి



**తొర్రూరు, జూన్ 16 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు మండలం లోని చర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగి సర్వి రమేష్ ఆదివారం స్థానిక తొర్రూరు మండల కేంద్రం లో బైక్ ఆక్సిడెంట్ లో మరణించాడని, 13 ఏళ్లుగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం కృషి చేసి, విద్యార్థుల ఉన్నతి కి దోహదపడినా కనీసం ఉద్యోగి కి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెల్తూరి మల్లేశం సీఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగుల సహదేవ్‌గ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మారగోని జానకిరామ్, షేక్ ఖాదర్ పాషా కోరారు. ఈ సందర్భంగా తన పార్ధీవ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబ్ పాషా, రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న గారు,వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, సిఆర్పిల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబులాల్, సంతోష్, కల్పన, ఉదయ్, రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో తొర్రూర్ విద్యార్థికి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు




**తొర్రూరు, జూన్ 16 (ప్రజాజ్యోతి) :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న గడల రామ్ చరణ్ సోమవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. గతంలో రామ్ చరణ్ 436 మార్కులతో రాష్ట్రస్థాయిలో బైపీసీ విభాగంలో మూడో ర్యాంకు సాధించగా తిరిగి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా హన్మకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేఎల్ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి తమ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేసిన గడల రామ్ చరణ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా రామ్ చరణ్ ఉత్తమ ఫలితాలు సాధించి అత్యంత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ ప్రతిభ కళాశాల అధ్యాపక బృందం ఉత్తమ విద్యా బోధన,కళాశాల డైరెక్టర్ల నిరంతర పర్యవేక్షణ వల్లనే తాను రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపాడు.

# ఘనంగా సామూహిక అక్షరభ్యాసం

## ప్రధాన ఉపాధ్యాయులు పాక పద్మావతి

**రాయపర్తి జూన్ 16, ప్రజాజ్యోతి :** మండలంలోని కొత్తతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక పద్మావతి, ఉపాధ్యాయురాలు రెహానా బేగం పలువురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు తమ వంతు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితురాలు కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్న 2009-10 పదవ తరగతి మిత్రులు

ఆత్మకూరు ఎం జూన్ 16 (ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 పదో సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితురాలు బట్టు గంగమ్మ వారి భర్త



భరత్ గత నాలుగు సంవత్సరాల క్రితం తల వెనుక భాగంలో రక్తం గడ్డకట్టి దాంట్లోనే పక్షవాతం రావడంతో కుడి వైపు కాలు చెయ్యి రెండు పడిపోయి నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతూ సంసారం జీవితాన్ని కొనసాగిస్తుంది. విషయం తెలుసుకున్న (2009-2010 ) పదవ తరగతి మిత్రులందరి సహాయం మేరకు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి 20,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మల్లం నవీన్ తవిటి రాజు వెంకటేష్ రాజు ప్రభాకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి

మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణం లోని ఉమ్మడి బాపూజీ నగర్ గవర్నమెంట్ స్కూల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మాజీ తాజా కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి( సీతక్క ) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 21వ,వార్డు మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ , టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రైతులకు అవగాహన కల్పించిన షీ టీం సభ్యులు

మిర్యాలగూడ,జూన్ 16, ( ప్రజాజ్యోతి ):

సైబర్ నేరాలకు గురి కాకుండా, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఈ సీజన్లో రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని షి టీం ఎఎస్ఐ తబిత కోరారు



. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక వద్ద రైతులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ కొంత మంది సైబర్ నేరగాళ్లు గుర్తుతెలియని నెంబర్లనుండి ఫోన్ లు చేసి రైతు భరోసా, ఋణ మాఫీ జరిగిందా జరగలేదా అని అడిగి బ్యాంకు ఖాతా నెంబర్లు అడిగితే ఇవ్వవద్దని ఆమె తెలిపారు. బ్యాంకు ఖాతా నంబర్లు ఇవ్వడం వల్ల నష్ట పోయే అవకాశం ఉందని, ఖాతాలో డబ్బు జమ కాకుంటే నేరుగా వ్యవసాయ శాఖ అధికారినీ నేరుగా కలిసి మాట్లాడాలన్నారు. రైతులను మోసగించే వారున్నారని జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో హెూం గార్డు రవీందర్, రైతులు ఉన్నారు.

## పిల్లల విద్యకు మొదటి అడుగు అంగన్వాడి

తుంగతుర్తి, జూన్ 16,(ప్రజా జ్యోతి):

పిల్లల విద్యకు మొదటి మెట్టు అంగన్వాడి అని సిడిపిఓ శ్రీజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ ఒడి అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ...మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ప్రతి ఒక్కరిని అంగన్వాడీ



కేంద్రంలో చేర్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకుంటారని, ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఖైరున్నిషా ,అనురాధ ,పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, అంగన్వాడి టీచర్లు కలమ్మ, మంగమ్మ ,మాధవి ,ఉమా ,భాగ్యలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ప్రారంభం

### -మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకతి సత్యం

నిడమానూరు,జూన్ 16(ప్రజాజ్యోతి):

నిడమనూరు మండలం ఊట్కూరు రైతువేదికలో సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ని మండల అగ్రికల్చర్ అధికారితో కలిసి నిడమానూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమాన్ని మన మండలంలోని రైతులందరూ వీక్షించే విధంగా రైతు వేదిక ఊట్కూరు యందు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి,ముంగి శివమారయ్య, విజయ్ కుమార్ గౌడ్, మండలం హార్టికల్చర్ ఆఫీసర్ రిషిత, పంచాయతీ సెక్రటరీ మాధవి ప్రియా, ఏఈవో మహేష్, చర్నాశీను ,తదితరులు , పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జాప్యం వద్దు

## ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా



సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా, గ్రామాలలో అంగన్వాడి, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు నిరంతర పరీక్షలు, చికిత్స, తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాతృ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా, బి సి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అంతకుముందు ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు. భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయా లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. భవిత కేంద్రం సామాగ్రిని ఎట్టి పరిస్థితులలో కేంద్రం బయట ఉంచకూడదని, భవిత కేంద్రంలోనే ఉంచాలని, మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇదివరకే జారి చేసిన ఆదేశాల ప్రకారం అన్ని కేంద్రాలు సవ్యంగా నడిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

తుంగతుర్తి, జూన్ 16, (ప్రజా జ్యోతి):

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మది వెంకటేశ్వర్లు కోరారు.

తుంగతుర్తి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు కందాల శంకర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అనేకసార్లు నిత్యవసర వస్తుందరాలను విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల కోసం కాకుండా బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.

దేశంలో రోజురోజుకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసుకుంటూ నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందని అన్నారు. బడా కార్పొరేట్ శక్తులు ఈ కాలంలో ఆస్తులను వేల కోట్లకు పెంచుకున్నారని అదే కార్మికులు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని



అన్నారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న చట్టాలను తొలగించి వాటి స్థానంలో కోడులను పెట్టడం వల్ల కార్మికుల యొక్క జీవితాలు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేక చట్టాలను చేసి విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచిందని అన్నారు. కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను అందిస్తూ ఎక్కువ శాతం ఉన్న పేద మధ్యతరగతి వర్గాల ప్రజల శ్రేయస్సును పక్కన పెడుతుందని విమర్శించారు. ఈరోజు మతాలు కులాల పేరుతోటి హిందూ ముస్లిం వర్గాల మధ్య తగాదాలు పెట్టిస్తూ ఓట్ల కోసం నాన్న తండాలు పడుతుందని అన్నారు.

## దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి ఎన్నో సంస్కరణలు

తుర్కపల్లి మండలం, జూన్ 16 (ప్రజా జ్యోతి)

దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి బిజెపి



ప్రభుత్వం ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిందని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల పాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని, జెన్దన్ యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బీనారం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శీను, మోత్కుపల్లి బిక్షపతి ,మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుడుక బాబు పాల్గొన్నారు

## పదేళ్లు ఆగం చేసి, ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

తుర్కపల్లి మండలం, జూన్ 16ప్రజా జ్యోతి)

పదేండ్లు ఆలేరు ను ఆగం చేసి, ఇప్పుడు మళ్ళీ అభివృద్ధిని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ళ పాలించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి దంపతులు పూర్తిగా ఆలేరు నియోజకవర్గ సంక్షేమ అభివృద్ధిని విస్మరించారని ,అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించాలని అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే వివిధ అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వము నుండి 1500 కోట్ల నిధులు మంజూరు చేయించడం, ఇటీవల తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడం విప్ బీర్ల ఐలయ్యకు మరింత ఆదరణ పెరగడంతో గొంగిడి దంపతులకు నిద్ర పట్టడం లేదని అన్నారు.



అందుకే ఉద్దేశపూర్వకంగా ఆలేరు సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కొత్త నాటకాలను తీశారని, ప్రభుత్వ విప్ ఐలయ్య కృషితోనే మెడికల్ కాలేజ్ మంజూర అయిందని, ఆ భవన నిర్మాణానికి సంబంధించి యాదగిరిగుట్ట పట్టణానికి సమీపంలోనే భూమి కేటాయింపులు జరిగాయని, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల స్టంట్ లో భాగంగా బీఆర్ఎస్ అనేక జీవోలు విడుదల చేసిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎలుగల వెంకటేశం, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, సోన్నాయిల రఘు ,మల్లేశం ,వినోద్ నాయక్, రమేష్, శ్రీనివాస్, కనకరాజు, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి

## యూనిఫామ్స్, పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి :ఎస్ఎఫ్ఐ డిమాండ్

మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):

అనుమతుల్లేకుండా పుట్టగొడుగుల్లా




పుట్టుకొచ్చిన పాఠశాల సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి బాలు నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో, మండల పరిధిలో పుట్టగొడుగుల్లాగ పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా టెక్నో,ఐఐటి లాంటి ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాదిరూపాయ లతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అమ్ముకుంటు న్నా విద్యాశాఖ అధికారు లు పట్టించుకోవడం లేద న్నారు. అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు. అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయటంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి సంపత్,రాగ్య, కిరణ్,వెంకటేష్,రఘు, మనీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

గరిడేపల్లి,జూన్ 16(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి కళ్యాణ మహెూత్సవం ఆలయ అర్చకులు వంగిపురం వినయ్ ఆచార్యులు





ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు,అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్ఛార ణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.సుప్రభాతం, తోరణ అలంకరణ,ప్రబోధిత, ఆరగింపు,మూల విరాట్ లకు అభిషేకం,అలంకరణ, సహస్ర కుంకుమార్చన,ఎదుర్కోలు, స్వామి కళ్యాణం చేశారు. అన్నదాన దాత రెడబోతు జగన్మోహన్ రెడ్డి స్వప్న దంపతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యడవల్లి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పయిడి మర్రి రంగనాథ్,ఎస్సై చలికంటి నరేష్,మాజీ సర్పంచ్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, ఆరే కృష్ణారెడ్డి,మీసాల యోహాన్,చాందిమియా పెండెం ముత్యాలు, బచ్చలకూరి కృష్ణ రామాంజి గౌడ్,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలి

### -మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### -17న జరుగు మహా ధర్నాను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి):

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ క గార్ ను నిలిపివేయాలని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని, గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే ప్రాంతంలో ఖనిజ సంపద ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని బెజవాడ వెంకటేశ్వర్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా



వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆయన ఆరోపించారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. మహా ధర్నాలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎల్లావుల రాములు, పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణ, మామిడి వెంకయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ డోనర్ కొత్తపల్లి సైదులుకు రక్తదాత సుఖీభవ అవార్డు అందజేత

మిర్యాలగూడ,జూన్ 16,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణానికి చెందిన బ్లడ్ డోనర్ కొత్తపల్లి సైదులుకు రక్తదాత సుఖీభవ అవార్డు దక్కింది. అనుముల మండలం హాలియాలో సుమంగల్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం తల సేమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కొత్తపల్లి సైదులకు రక్తదాత సుఖీభవ అవార్డును ప్రదానం చేసి సన్మానించడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రక్తదానం చేస్తూ,తన మిత్రులతో,తెలిసిన రక్తదాత సోదరులతో రక్తదానంచేయించినందుకు గాను గుర్తింపుగా రక్తదాత సుఖీభవ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు.



ఈ అవార్డు రావడంతో నాపై మరింత బాధ్యతను పెంచిందని,నాతోపాటు చుట్టుప్రక్కల ఉన్న ప్రతీ ఒక్కరికి రక్తదానం పట్ల అవగాహనకల్పిస్తానని, అత్యవసర సమయంలో రక్తం తక్కువయ్యి చనిపోకుండాకాపాడతానని, ప్రతి ఇంటికి ఒక రక్త దాత తయారు కావాలని కోరారు. ఈ అవార్డులను అందజేసిన అమిర్ ఆలీ ఫౌండేషన్ చైర్మన్ అమిర్ ఆలీ కి ప్రత్యేక ధన్యవాదములుతెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని సీనియర్ కాంగ్రెస్ నేత,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభించారు,వారి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడంజరిగింది. ప్రముఖ సామాజిక వేత్త శంషాబాద్ సిద్దు రెడ్డి చేతుల మీదుగా నటుడు ఇంద్రసేన (ఫిల్మ్ హీరో), మునిర్ తదితర ప్రముఖులు పాల్గొనగా వారి చేతులమీదుగా రక్తదాతలను సన్మానించడం జరిగింది.

## గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు!



ప్రజాజ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 16 ఈరోజు హైదరాబాద్ సోమాజిగూడ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియామకమైన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి శాల్వ తో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని జ్ఞాపకగా ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ ఒక దళిత నాయకుడికి సముచిత స్థానం కల్పించిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడుఅధ్యక్షులు జి చెన్నయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, కలసి బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు బోర్లం మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ బేగరి సాయిలు సంఘ సభ్యులు మన్నె సురేష్ బోర్లం మాలమహానాడు క్యాషియర్ పోతురాజు సాయిలు ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్




కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 16 జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీతో పాటు, యూనిఫామ్, షూస్, టైప్, బెల్ట్ అంటూ విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనలకు అనుకూలంగా తక్కువ ధరలకు అమ్మాల్సిన పుస్తకాలని ధనార్జనే ధ్యేయంగా అధిక ధరలకు విక్రయిస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు అనుమతులు లేని పాఠశాలలు సైతం కొత్త అడ్మిషన్లు తీసుకుంటూ పుస్తకాలు విక్రయిసున్నా కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు పాఠశాలల యజమాన్యాలు బయట షాపులలో మాట్లాడుకుని వారి చేత విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అక్కడికే పంపిస్తున్నారు విద్య సంవత్సరం ప్రారంభం కాకముందు నుండి పుస్తకాలు యూనిఫామ్ అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని విద్యశాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది ఏదైతే అనుమతి లేని పాఠశాలలు పుస్తకాలు యూనిఫామ్లు అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్ టౌన్ ప్రెసెంట్ విజయ్, రాజు, భాస్కర్, అశోక్, రమేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో నూతన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభం

రాజంపేట జూన్ 16 (ప్రజాజ్యోతి) రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని క్లస్టర్ రైతు వేదికలో సోమవారం నూతన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను మంజూరు చేసి ప్రారంభించారు. ఈ యూనిట్ ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత శాస్త్రీయ సలహాలను నేరుగా శాస్త్రవేత్తలు అందజేస్తారు. ముఖ్యమంత్రి ఈ నూతన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌లను ప్రత్యక్ష ప్రసారం ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాములు, కృష్ణారావు, వెంకటరెడ్డి, శ్రావణ్ రెడ్డి, సాయిబాబా, రవీందర్ రెడ్డి, తలమడ్ల క్లస్టర్ గ్రామాల రైతులు, ఏఈవో బాలకిషన్,



ఆనంద్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు. రైతులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ ఆధునీకరణలో ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని, రైతులకు సాంకేతిక సమాచారం అందుబాటులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు.

## కలెక్టర్ ఉత్తర్వులు కమిషనర్ గైరాజర్ వైదిస్ కొలవేరి

- కోట్లు విలువ చేసే స్థలం స్వాధీనంలో నిర్లక్ష్యం!
- కమిషనర్ కోసం ఎదురుచూసి వెళ్లిన అధికారులు
- కబ్జా తెర నుంచి విముక్తి జరుగున జరిగేనా?
- స్వాధీనం చేసుకోవడంలో రెండు శాఖలు ముందడుగు
- ఆశాఖ అధికారి రాకపోవడతో పలు అనుమానాలు




ఆర్మూర్ జూన్ 16 (ప్రజాజ్యోతి) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ లో జాతీయ రహదారి 63 కు పక్కనే ఉన్న నిజంసాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నెంబర్ 82//2/1/1 ఇది నిజాంసాగర్ కు చెందిన స్థలం ఒక ఎకరం 30 గుంటల భూమిని జూన్ 12న రెవెన్యూ ఇరిగేషన్ రెండు శాఖల అధికారులు సర్వే చేసి నిజం సాగర్ కెనాల్ భూమి కి హద్దులు ఏర్పాటు చేశారు. సుమారు 60 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని ఒక ప్రైవేట్ వ్యక్తి ఆ స్థలంలో వినాయక విగ్రహాలకు టైల్స్ షాపులకు అద్దెకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వభూమిలో ప్రయివేట్ దందాఏంటనిప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనపరచుకోవాలనిజిల్లా కలెక్టర్ ఉత్తర్వులుజారీ చేశారు.కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఒక ఎకరం 30 గుంటల భూమిని మున్సిపల్ శాఖకు అప్పగించడానికి రెవెన్యూ ఇరిగేషన్,అధికారులు ఆ స్థలానికి చేరుకున్నారు.మున్సిపల్ అధికారి మాత్రం ఆ స్థలానికి రాకపోవడంతో చాలాసేపు ఎదురు చూసిన రెండు శాఖల అధికారులు తిరిగి వెళ్ళిపోయారు.ఆఅధికారి రాకపోవడంవెనుక పలు అనుమానాలు అయితే వ్యక్తం అవుతున్నాయి.

**మూడు శాఖల అధికారులు సమన్వయంతో చేయాలి**

కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ శాఖ,రెవెన్యూ శాఖ,ఇరిగేషన్ శాఖ,ల అధికారులు



సమన్వయంతో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడంలో ముందుండాలి కానీ రెండు శాఖల అధికారులు ముందున్న ఒక శాఖకు సంబంధించిన అధికారికి రెవెన్యూ శాఖ అధికారి సమాచారం ఇచ్చినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారి ఎందుకు రాలేదో తెలియాలి అధికారుల మధ్య సమాచారం లోపం ఏమైనా ఉందా లేక విధులలో బిజీగా ఉండి రాలేకపోయారో ఏమో తెలియదుగాని ప్రభుత్వ స్థలానికి మాత్రం అధికారి చేరుకోలేదు కోట్ల విలువ చేసే భూమి మున్సిపల్ శాఖ స్వాధీన పరుచుకుని అక్కడ మడిగెల నిర్మాణం చేస్తే ఆర్మూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలోకి చేరుకుంటుంది ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కాస్త మెరుగున పడుతుంది ఇప్పటికైనా త్వరగా ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకుని వెంటనే మడిగెల నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 135 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16. సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వ%శీ%న్ యోగా సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికా విలేకరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్, ఆర్‌డిఓ




వీణ, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఎన్‌ఎచ్‌ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ, యోగా శిక్షకులు లింగమూర్తి తదితర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ నెల 19 నాడు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వారికీ సన్మానం

- విహెపిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి




నిజామాబాదు రూరల్ ప్రజాజ్యోతి న్యూస్ ఆర్ సి ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్ ఆర్ పి ఎస్, ఎమ్ ఎస్ పి చెవ్స్ వి హె పి ఎస్ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి హాజరవ్వడం జరిగింది. అలాగే ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా జిల్లా కో ఇంచార్జి యడవెల్లి అజయ్ మాదిగ హాజరవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సుజాత సూర్యవంశి మాట్లాడుతూ " అణగారిన వర్గాల నాయకుడు మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా వి హె పి ఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభను జిల్లా నుంచి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది.జిల్లా కో ఇంచార్జి యడవెల్లి అజయ్ మాదిగ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ వి హె పి ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సన్మాన సభకు వికలాంగుల సమాజం అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని, ఈ సభకు జిల్లా ,ఎమ్ ఆర్ పి ఎస్ ఎమ్ ఎస్ పి మరియు అన్ని అనుబంధ సంఘాల జిల్లా, మండల, గ్రామ కమిటీలు వికలాంగుల సమాజానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి సభను విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్ ఎమ్ ఎస్ జాతీయ నాయకులు యమున, సత్తెమ్మ, జిల్లా ఎమ్ ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్, ఆకారం రమేష్, వి హె పి ఎస్ టౌన్ నాయకులు దేశాయ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గుడితండా మద్యపాన నిషేధం

- గ్రామస్థుల నిర్ణయంతో శాంతిభద్రతల వైపు అడుగులు





రాజంపేట జూన్ 16 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలం కొండాపూర్ గ్రామం, గుడితండాలో గ్రామస్థులు సమిష్టిగా మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ కీలక తీర్మానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ సభలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభలో గ్రామస్థులు మాట్లాడుతూ, "మద్యపానం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి, యువత చెడిపోతోంది, అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. తాగిన యువకులు తల్లిదండ్రులపై, అన్నదమ్ములపై దాడులకు దిగుతున్నారు. మద్యం వల్ల గ్రామాల ముఖచిత్రమే మారిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తీసుకున్న ముఖ్య తీర్మానాలు: 1. గ్రామంలో మద్యం విక్రయిస్తే సంబంధిత వ్యక్తికి ₹1 లక్ష జరిమానా విధించబడుతుంది. 2. గ్రామంలో గానీ, తండాలో గానీ బెల్ట్ షాపులు నిర్వహించడం పూర్తిగా నిషేధం. 3. ఈ నిబంధనలు గ్రామ పంచాయతీ ద్వారా కఠినంగా అమలు చేయబడతాయి. ఈ తీర్మానాన్ని బలపరిచేందుకు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి, మద్యపాన నిషేధం గురించి అవగాహన కల్పించారు. మండల స్థాయి అధికారులకు లిఖితపూర్వక వినతిపత్రం అందజేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ చొరవకు మహిళలు, యువత, పెద్దల సహకారం విశేషంగా లభించింది. శాంతియుత గ్రామ సృష్టి కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని" గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ చొరవ గ్రామ సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి



బీర్కూర్ ప్రజా జోతి జూన్ 16 బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సాయిలు %ం%% లాలయ్య రైతు యొక్క గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. రామారావు అనే రైతు యొక్క పొలంలో ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో, గేదె మేత మేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వచ్చింది. ట్రాన్స్ఫార్మర్ యొక్క కరెంటు తీగలు క్రిందికి ఉండడంతో గేదెకు కరెంటు షాక్ కలిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేదె యొక్క విలువ సుమారు 80000 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపాడు. అధికారులు స్పందించి తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## కలెక్టరేట్లో మొక్కను నాటిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఏఎస్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు, టి ఎన్ జి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలపై వెళుతున్న పోలీసులకు సత్కారం




కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 16 కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పీఎస్ పరిధిలో పనిచేసిన ఎస్ఐ అమృనాయక్, ఏఎస్ఐ నర్సింగరావు, పోలీస్ కానిస్టేబులు దేవిచంద్ విజయ్, శంకర్, పవన్ కుమార్, డబ్ల్యు పిసిరాజేశ్వరి, హెూంగార్డ్ సురేష కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ అయ్యారు. బదిలీ అయినా వారికి దేవునిపల్లి ఎస్ఐ రాజు మరియు మిగతాసిబ్బంది కలిసి సత్కారించి వీడ్కోలు పలికారు.

## ఫిట్నెస్‌లేని బస్సులను సీజ్ చేయాలి

రవాణా శాఖాధికారికి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం



తెలంగాణ జనసమితి (టిజెఎస్), గిరిజన విద్యార్థి సంఘాల(జివిఎస్) జిల్లా అధ్యక్షులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా లో ఉన్నటువంటి ప్రయివేట్ పాఠశాలల యొక్క ఫిట్నెస్ లేని బస్ లను వెంటనే సీజ్ చేయాలన్నారు. పూర్తి ఫిట్నెస్ ఉండి అన్ని సదుపాయాలు ఉన్న బస్ లకు మాత్రమే అనుమతివ్వాలని, అనుభవం ఉండి 50 సంవత్సరాలు నిండని డ్రైవర్లను మాత్రమే వినియోగించాలన్నారు. ప్రతీ బస్ లో అత్యవసర ద్వారం,ఫైర్ అలారం మంటలు ఆర్పే పరికరం,ప్రథమ చికిత్స కోసం బాక్స్,బస్ కిటికీలకు ఇనుప గ్రిల్స్,చిన్న పిల్లలు రోడ్డు దాటేటప్పుడు సహాయం కొరకు హెల్పర్ లు ఉండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

**– 85 దరఖాస్తులు స్వీకరణ – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 16 :** ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపుకలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం (85) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు -36, పింఛన్లు-02ఇందిరమ్మ ఇండ్లు -17, ఇతర సమస్యలు -30 మొత్తం 85 వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ పై కలెక్టర్ సమీక్షా

**– జిల్లాలో 10 మండలాలు 15 పంచాయతీలలో నిర్వహణ**



**మెదక్( ప్రజాజ్యోతి )16 జూన్** మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ కార్యక్రమం మెదక్ జిల్లా లోని 10 మండలాల్లో గల 15 గిరిజన గ్రామ పంచాయతీలలో 17 హ్యాబిటేషన్లలో గిరిజనుల సమస్యలు పరిష్కరించుటకు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా.. ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భవ,ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ మొదలగునవి లేని వారికి సమకూర్చుకొనుటకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ, జిల్లా పరిషత్ సంబంధిత అధికారుల సమన్వయంతో సమావేశాల ద్వారా చర్చించుకుని ప్రణాళికలు ద్వారా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల నుంచి రోడ్లపై వ్యర్థాలు

# పగలబెట్టడంతో ప్రజలకు తప్పని తిప్పలు

**– ప్రజా జ్యోతి ఎఫెక్ట్ – అధికారుల పరిశ్రమలకు నోటీసులు జారి**

**– ప్రజా జ్యోతి కథనం సోమవారం ప్రచూరించిన పరిశ్రమల వ్యర్థాలు**

**రోడ్లపై తగలబెట్టడంతో ప్రజలకు తప్పని తిప్పలని శీర్షికపై స్పందించిన అధికారులు**





**మనోహరాబాద్, జూన్ 16 ( ప్రజా జ్యోతి)** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో పరిశ్రమల నుంచి వ్యర్థాలు తెచ్చి రోడ్డుపై తగలబెడుతున్నారని శీర్షిక సోమవారం, ప్రజా జ్యోతి ప్రచూరించింది ఈ కథనానికి స్పందించిన అధికారులు పరిశ్రమలకు నోటీసులు జారీ చేశారు. లార్విన్ ఫ్లెక్సీ పరిశ్రమ నుంచి కెమికల్ రసాయనాలు రూపంలో కొండాపూర్ గ్రామ శివారుకు వదులుతున్నారని అగర్వాల్ ప్లాస్టిక్ సుకి పరిశ్రమ నుంచి వెలువడ వ్యర్థాలు రోడ్డుపై తగలబెడుతున్నారని ప్రజా జ్యోతి కథనం సోమవారం ప్రచూరించడంతో రంగంలోకి దిగిన పంచాయతీ కార్యదర్శులు పరిశుభ్రత పరిరక్షణగాల్లో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఈ పరిశ్రమలకు నోటీసులు చారి చేశామని. కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ అన్నారు. అలాగే పిసిబి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రజా జ్యోతితో తెలిపారు. ఈసీబీ అధికారుల పర్యవేక్షణ లోపమే వీటికి నిదర్శనం అని పలువురు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**– జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**





**అల్లాదుర్గం జూన్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు పోతున్నాయని, మరికొంతమంది క్షతగాత్రులు అవుతున్నారని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని దీనిపై ప్రణాళిక బద్ధంగా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలు, దొంగతనాలు నియంత్రించాలని, పోలీసులకు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రత్యేక నిగా ఉంచాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు వారిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తగిన న్యాయం చేయాలని తెలిపారు.. ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువ జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు పోలీస్ స్టేషన్లో

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**ప్రజా జ్యోతి రేగోడ్:** మెదక్ జిల్లా రేగోడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పి శ్రీనివాసరావు తనకి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగోడు పోలీస్ స్టేషన్లో ఎలాంటి కేసులు వస్తాయని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించే లా చూడాలని సిఐ రేణుక ఎస్సై పోచయ్యకు పలు సూచనలు ఇచ్చారు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు

## అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్

# కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ




చందన ఎంపీసీ మొదటి ర్యాంక్



రంశ ఎంబిసి ద్వితీయ



పల్లవి బైపిసి మొదటి ర్యాంక్



కే సాహితి బైపిసి రెండో ర్యాంక్

**అల్లాదుర్గం జూన్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. జూన్ 16 (సిరి న్యూస్). ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేసిన సప్లమెంటరీ పరీక్షల్లో ఇంప్లిమెంట్ రాసిన ప్రథమ సంవత్సర విద్యార్థులు వి చందన ఎంపీసీ.443470, ఎండి రంశ 435/470, ఏ పూజిత 432/470 , బైపిసి లో పల్లవి 410/440, కంచరి సాహితి 409/440, ఎన్ సౌమ్య 409/440 కళాశాల టాప్ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 16:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడు శివ్వంపేట మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు. లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. గత పది సంవత్సరాలు బి ఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, కమలా పుల్ సింగ్,మండల పార్టీ నాయకులు వారాల గణేష్, రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,నాయకులు ,దుర్గ నాయక్, వంజరి గౌరీ శంకర్, ఇసు గారి అరుణ్, ఈసారపు రాజు గౌడ్, నారాయణ,కొత్తపేట శివరామ గౌడ్, లస్కరి ఆంజనేయులు, సోను, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా

# ఉపాధ్యక్షులుగా ఎన్వి హనుమంత్ రెడ్డి నియామకం

**– మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మెమొంటో శాలువాతో సన్మానం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 16:** వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ వి హనుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందునా హైదరాబాద్లోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే రవీందర్,సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వివేకానంద మెమొంటో శాల్వాలతో సన్మానించరు,ఈ సందర్భంగా తనతో పాటు కలిసి కూర్చొని మాట్లాడుతూ మెదక్ జిల్లా వాలీబాల్ క్రీడలకు పుట్టినిల్లు అన్ని గుర్తు చేశారు,రానున్న రోజుల్లో వాలీబాల్ క్రీడాకారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయి వరకు రాణించే విధంగా తమ వంతు సహాయాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు,ఎన్ వి హనుమంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు సారధ్యంలో వాలీబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియాకు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాన్నని రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రత్యేక చొరవతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు గుర్తు చేశారు,రాష్ట్రంలో వాలీబాల్ క్రీడాకారులకు మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ల తో పాటు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కూడా పనిచేస్తుందని తెలిపారు.

# శివ్వంపేటలో విజయవంతంగా అంగన్వాడీ మేళా కార్యక్రమం

**– ఐసిడిఎస్, సిడిపిఓ,హేమా భార్గవి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 16:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాలను సారం అంగన్వాడి మేళ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యత్తిథిగా నర్సాపూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్, సిడిపిఓ, హేమా భార్గవి హాజరయ్యారు. శివ్వంపేట మండలం అంగన్వాడి సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు చిన్న పిల్లల నమోదు పెంచే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా ఉంటుందని ఐసిడిఎస్, సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ అన్నారు. దీంట్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉండే మెటీరియల్ మొత్తాన్ని ఈ కార్యక్రమంలో డిస్ప్లేచేయడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అక్కడికి వచ్చిన వారందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో ఏ విధంగా విద్యను అందిస్తున్నారు. అనే విషయంపై ప్రతి ఒక్కరికి తెలపడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల సూపర్వైజర్ మెహతా. అంగన్వాడీ టీచర్లు నవీన,కృష్ణవేణి. ఆయా గ్రామాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు

# చర్యలుగా రేవంత్ పాలన

**– భవిష్యత్తులో ఏలేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వమే**

**– జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 16:** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి , ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబిత ఇంద్ర రెడ్డి,మహిళా నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఈ ఫార్ములా రేస్ మీద కేటీఆర్ కు నోటీసులు ఇస్తే ఇప్పటికీ స్పష్టమైన సమాధానం చెప్పినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ ఒక సిరీస్ లాగా మళ్లీ కొనసాగిస్తు మల్ల నోటీసులు ఇవ్వడం దారుణం అన్నారు. ఎప్పుడైతే ప్రజా పరిపాలన కుంటుపడిందో అభివృద్ధి చేయడం చేతకాలేదు. నాటి నుండి ఒక డైవర్షన్ పొలిటిక్స్ కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ ల పై కేసు గ్రామాల్లో నాయకుల పైన కేసు పెట్టడం ఒక ఆర్ ఫార్ములా అంటే రేవంత్ ఫార్ములా పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ఎప్పుడైతే ప్రజా పరిపాలన కుంటుపడిందో అభివృద్ధి చేయడం చేతకాలేదు. నాటి నుండి ఒక డైవర్షన్ పొలిటిక్స్ కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ ల పై కేసు గ్రామాల్లో నాయకుల పైన కేసు పెట్టడం ఒక ఆర్ ఫార్ములా అంటే రేవంత్ ఫార్ములా పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కేసీఆర్ తెలంగాణ నెంబర్ వన్ గా ఉంచారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో 29వ రాష్ట్రంగా చిట్టచివర ఉంచడానికి కుట్ర పండుతున్నాడు. అభివృద్ధి మొత్తం కుంటుపడింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించాలి. ఒక ప్రభుత్వం ప్రజలకు ఏ అవసరాలు కావాలి, ఎలాంటి అవసరాలు తీర్చాలి. ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలి ఎలా ముందుకు తీసుకెళ్లాలి అని ఆలోచన రేవంత్ రెడ్డికి ఉండాలని హితవు పలికారు. కానీ రేవంత్ రెడ్డికి ఎప్పుడు ప్రతిపక్షాలు ఏం చేస్తున్నాయి. ప్రతిపక్షల మీద ఎట్లా కుట్ర పన్నాలి,ఏ విధంగా కేసులు పెట్టాలి, ఏ విధంగా అనగా తొక్కాలని ఆలోచిస్తున్నారు. కేవలం కక్ష సాధింపు చర్యలుగా రేవంత్ పాలన కొనసాగుతుంది. మహిళలకు 2500/- ఇస్తానని ఎలక్షన్ టైంలో మాయమాటలు చెప్పాడు. ప్రజా పరిపాలన పైన ఈ ప్రభుత్వానికి దృష్టిలేదు, మంత్రులకు శృతి లేదు, ఆర్థిక వ్యవస్థ మీద అవగాహనా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనతో తెలంగాణ రాష్ట్ర పరిపాలన అస్తవ్యస్తంగా తయారయింది. పరిపాలన కొనసాగించడానికి అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. మా దగ్గర కే ఫార్ములా ఉంది, అంటే కెసిఆర్ ఫార్ములా ఉంది. మీ ఆర్ ఫార్ములను తిప్పికొడతాం. తెలంగాణ రాష్ట్రాన్ని భవిష్యత్తులో ఏలేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు.

## మంజీరా పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి) : భూగర్భ డ్రైనేజీ, మంజీరా పైపు లైన్ పనులకు స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్. సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకులో 55 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లకు, రాఘవేంద్ర నగర్ కాలనీలో 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో మంజీరా మంచి నీటి పైపు లైన్లకు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి కొబ్బరికాయలు కొట్టి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రానున్న రోజులలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల కల్పనలో ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోని, అభివృద్ధి పనులను చేసుకుంటూ వెళ్ళటం జరుగుతున్నదని తెలియజేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్, హెచ్ఎండబ్ల్యూఎస్ కొండాపూర్ సర్కిల్ మేనేజర్ సందీప్,సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ ముదిరాజ్, షేక్ చాంద్ పాషా,జూపల్లి శ్రీనివాస్ రావు, బాల రెడ్డి, సుద్దపల్లి విజయ్ కృష్ణ, కే. శివ కుమార్,జే.బలరాం యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,రమేష్, కే.శ్రీనివాస్, చంద్రమౌళి, నరసింహ రెడ్డి, వినీత సింగ్, రేణుక సౌజన్య, యూసఫ్, నవీన్, తిరుపతి యాదవ్, వెంకటేశ్వర్లు, డా.మల్లేష్ యాదవ్, మొహ్మద్ మతీన్, విజయ లక్ష్మి, శోభ, బుడుగు తిరుపతి రెడ్డి,బసవ రాజు,షేక్ రఫీ, మాయ, వరాలు, కే.దేవిక, చంద్రకళ,వాణి, నారాయణమ్మ, దేవి,లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై భారం మోపొద్దు - పాస్ ధర తగ్గించండి

– ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి మండల కమిటీ విద్యార్థుల బస్సు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన




బాలానగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) విద్యార్థుల బస్సు పాస్ ఛార్జీలను భారీగా పెంచిన విషయంపై ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి మండల కమిటీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ఈ పెంపు విద్యార్థులపై మరింత ఆర్థిక భారం మోపేలా చేస్తుందని పేర్కొంటూ స్థానికంగా డిపో ఎదుట నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, ప్రస్తుతం సగటు విద్యార్థి నెలకు రూ.600 వరకు బస్సు పాస్ కోసం ఖర్చు చేస్తుండగా, ఇది పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్రంగా భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వమే ఉచిత బస్సుల పథకం పేరిట ఆర్థిక భారం ఏర్పరిచి, ఇప్పుడు ఆ లోటును విద్యార్థులపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయాణ హక్కు ను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ఖర్చును పెంచడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల బస్సు పాస్ ధరను రూ.150గా తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గట్టి డిమాండ్ చేస్తోంది. టీఎస్ఆర్టీసీ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వం విద్యార్థులు కాదని, విద్యార్థులకు తక్కువ ధరలకే సబ్సిడీ పాస్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని, విద్యార్థుల ప్రయాణం అర్థవంతంగా ఉండాలంటే సరసమైన బస్సు ఛార్జీలు అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ ర్యాలీకి మండల అధ్యక్షుడు సుబ్బు నేతృత్వం వహించగా, జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, జిల్లా కమిటీ సభ్యులు శివ, వసు, ఉదయి, మల్లేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్‌ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వ కంగా కలిసి పండ్ల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

– పాప నాశేశ్వర దేవాలయంలో జరిగిన శ్రీ రుద్ర చండి హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి) : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజక వర్గం ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. సోమవారం ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హోమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, తూము సంతోష్, ఎండీ మొయిజ్, సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, సుంకన్న, మొయినుద్దీన్, తూము కొండల్, తూము సచిన్, జోజమ్మ, భారతమ్మ, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లురవిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజా జ్యోతి) : టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం ఎంపీ (రాజ్యసభ సభ్యుడు) మల్లు రవిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా తన నియామకంలో మద్దతును ప్రకటించినందుకు రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ను ఆయన అభినందించారు. పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం వారికి అందుబాటులో ఉండాలని సూచించారు.

## ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలలో

# 55 ఓట్ల మెజారిటీతో మాచర్ల విష్ణు ఘనవిజయం

– బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా – ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన మాచర్ల విష్ణు



కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలు ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో సోమవారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవికి మాచర్ల విష్ణు, మండల సువర్ణ, కవిత లు పోటీ చేశారు. బస్తీలో మొత్తం 161 పోలయ్యాయి. మాచర్ల విష్ణుకు 95 ఓట్లు, కవితకు 40 ఓట్లు, మండల సువర్ణకు 26 ఓట్లు పడ్డాయి. మాచర్ల విష్ణు కవితపై 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనంతరం మాచర్ల విష్ణు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి నగర్ 1లోగల ఇంటి యజమానులు నన్ను నమ్మి ఓటు వేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రగతి నగర్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.నన్ను గెలిపించిన ఇంటి యజమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బస్తీలో ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటూ బస్తీ సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. అనంతరం కోశాధికారిగా రొక్కం శంకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా లద్ది పీర్ల రఘు గౌడ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ దిలీప్ గౌడ్, ఎలక్షన్ కమిటీ సభ్యులు




బిక్షపతి, పవన్ కుమార్, నాగేందర్, వీరేశం, శ్రీరాములు, వెంకటేష్, శ్రీనివాస్, వాణి, అనిత, బ్రహ్మం, బాలరాజు, కాలనీ ఇంటి యజమాను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై వెంటనే స్పందించాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య – తన వద్దకు వచ్చే ప్రతి ఫైల్‌కు పూర్తి వివరాలు జత చేయాలి
– త్వరలో శాఖల వారిగా సమీక్ష – ఏవైనా సమస్యలు తలెత్తుతే వెంటనే సమాచారం ఇవ్వాలి
– ఫోన్‌లో ఎప్పుడు అందుబాటులో ఉంటా
– శాఖల వారి సమీక్షకు అధికారులు పూర్తి తాజా సమాచారంతో నివేదికల సిద్ధం చేయాలి



సంగారెడ్డి, జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించి జిల్లాలో కలిస్తే సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం మొట్టమొదటిసారిగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి తన వద్దకు పంపి ఫైల్స్‌కు పూర్తి సమాచారంను జత చేసి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న ఫైల్స్‌ను పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో తలెత్తి సమస్యలకు గురించి ఆయా శాఖల అధికారులు వెంటనే తనకు నేరుగా సమాచారం ఫోన్ ద్వారా గాని వాట్సాప్ కాల్ ద్వారా గాని ఇవ్వాలన్నారు. ఆయా శాఖలలో పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఈ కలెక్టర్ సూచించారు. త్వరలో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షకు అధికారులు పూర్తి సమాచారంతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. నివేదికలలో తాజా సమాచారం కూడా అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు జిల్లాలో పర్యటనలకు వెళ్ళినప్పుడు ఆయా ప్రాంతాలకు సంబంధించిన పూర్తి సమాచారం వెంట అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఫైలు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పద్మజరాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 63 ఫిర్యాదులు





సంగారెడ్డి, జూన్ 16, ప్రజాజ్యోతి ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. ఐసిసి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ 15, పోరా సరఫరాల శాఖ 2 , మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ 9, పంచాయతీ %ఇ% పి.టి. విభాగం 4, పంచాయతీ రాజ్ 2, డి ఆర్ డి ఓ 4, మున్సిపల్ 9, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 10, విద్యాశాఖ 2 జిల్లా యువజన సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 4, ఉన్నాయన్నారు. మొత్తం 63 అందాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ మాధురి డి ఆర్ ఓ పద్మజ రాణి ఆర్‌డిఓ లు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ ఆవిష్కరణ

– జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి, జూన్ 16, ప్రజాజ్యోతి ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా ఐసీసీ సమావేశ మందిరంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సా.ప్రా.సంస్థ), హైదరాబాద్ వారు హకీంపేట/ఆర్.ఎస్.ఎస్, కరీంనగర్/ఆర్.ఎస్.ఎస్ మరియు ఆదిలాబాద్‌లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

**హకీంపేట:** బాలురకు 20, బాలికలకు 20, కరీంనగర్: బాలురకు 20, బాలికలకు 20,ఆదిలాబాద్: బాలురకు 20, బాలికలకు 20 ,మొత్తం సీట్లు 120 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . మండల స్థాయి ఎంపికలు 16 జూన్ నుండి 19 జూన్ 2025 వరకు ఎంపికల షెడ్యూల్ జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 25, 26 తేదీలలో ఉదయం 9:00 గంటలకు డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డి లో ప్రారంభం అవుతాయని తెలిపారు.

**అరతలు:** 4వ తరగతి ప్రవేశానికి 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థులు అరులు. రాష్ట్ర స్థాయి ఎంపికలు: జిల్లాలో ఎంపికైన 20 బాలురు, 20 బాలికలు హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జూలై 3 మరియు 4, 2025న పాల్గొంటారు. వెంట తీసుకురావలసిన పత్రాలు:1. పుట్టిన తేది మరియు చదువుతున్న పాఠశాల నుండి సర్టిఫికెట్ 2. 4వ తరగతి బోనఫైడ్ 3. ఆధార్ కార్డ్ 4. పాస్ పోర్ట్ సైజు 5 ఫొటోలు 5. 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ 6. కమ్యూనిటీ సర్టిఫికెట్. ఎంపిక విధానం: వైద్య పరీక్షలు అనంతరం, క్రింది 9 శారీరక సామర్థ్య పరీక్షలలో విద్యార్థులను ఎంపిక చేస్తారు: ఎత్తు,బరువు 30 మీ. ఫ్లయింగ్ స్టార్ట్ పరుగులు ,స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6%ని%10 మీటర్ల షటిల్ రన్. ఆన్లైన్ రిజిస్ట్రేషన్: 07-06-2025 నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుంది. విద్యార్థులు తమ మొబైల్ ద్వారా %శివీరీరీ.శిలిజిబిదీవీబిదీబి.వీళిఖీ.ఠిదీ% వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర సమాచారం కొరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాలయం, సంగారెడ్డి, ఫోన్ నెం.: 7981798957 ను సంప్రదించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి ఖాసిం బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం 5వ దేశంగా అభివృద్ధి

– రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి
– వికసిత్ భారత్ అమృత కాలం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మైలార్దేవుపల్లి డివిజన్‌లో మొక్కలు నాటిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, జూన్ 16 (ప్రజాజ్యోతి) : ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం 5వ దేశంగా అభివృద్ధి చెందిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకర మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు బస్తీ రోడ్డుకు ఇరువైపులా భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు వికాసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమనికి 11 సంవత్సరాల ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాల సందర్భంగా మైలార్దేవుపల్లి డివిజన్ 1 అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల భారత దేశం అన్ని రంగాల్లో ముందుకెళిందన్నారు. ప్రపంచం లోనే 5 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం లో ఎదిగిందన్నారు. 11 సంవత్సరాలలో దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడికే జనార్ధన్, జోగి రవి, రావుల భాస్కర్, నరసింహ, సంతు గౌడ్,మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కిరణ్ శంకర్, ప్రభుదాస్, రమేష్, రాజు స్వామి, వెంకట్ రెడ్డి, రామ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ అభివృద్ధి పట్ల రాజ పుష్ప ముందుచూపు ఉండటం నాకు స్ఫూర్తినిచ్చింది

– జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్
– కేవలం ఇండ్ల నిర్మించడమే కాకుండా ఆరోగ్యం అనుబంధాలు నిర్మించడమే లక్ష్యం– రాజపుష్ప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి – హైదరాబాద్‌లో అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ 'క్లబ్ ఒడిస్సీ'ని ఆవిష్కరించిన రాజపుష్ప ప్రాపర్టీస్ – నార్సింగిలో రాజపుష్పలో అతిపెద్ద లగ్జరీ క్లబ్ ఒడిస్సీని ప్రారంభించిన జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్






రాజేంద్రనగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి) : కమ్యూనిటీ అభివృద్ధి పట్ల రాజ పుష్ప ముందుచూపు ఉండటం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన రాజపుష్ప ప్రాపర్టీస్, సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగిలోని తమ ప్రధాన నివాస సముదాయం రాజపుష్ప ప్రావిన్షియాలో హైదరాబాద్‌లోని అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ క్లబ్ ఒడిస్సీని ప్రారంభించడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత, జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్,రాజపుష్ప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ ఒడిస్సీతో మేము సంప్రదాయ రియల్ ఎస్టేట్‌కు మించి ఒక శక్తివంతమైన జీవనశైలి వ్యవస్థను సృష్టించాం. ఇది కేవలం ఇళ్లను నిర్మించడమే కాకుండా, ఆరోగ్యం, అనుబంధాలు, రోజువారీ ఆనందాన్ని పెంపొందించే అభివృద్ధి చెందుతున్న కమ్యూనిటీలను నిర్మించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రావిన్షియా అనేది భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే, ప్రీమియం జీవనం పట్ల మా విజన్, ఇది ఇప్పుడు నిజమైంది అని అన్నారు. జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధి పట్ల ఇంత ముందుచూపు ఉండటం నాకు స్ఫూర్తినిచ్చింది. క్లబ్ ఒడిస్సీ వంటి సౌకర్యాలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడమే కాకుండా, చురుకైన, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తాయి. ఇది నేను బలంగా నమ్మే విషయం. నివాస జీవితం ఎలా అభివృద్ధి చెందాలో రాజపుష్ప ఒక మార్గదర్శకాన్ని ఏర్పరచింది అని పేర్కొన్నారు.

## పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హోమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం అతి పురాతనమైన ఆలయం, పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఆలయాలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్నిపెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



శామీర్ పేట్, జూన్ 16,(ప్రజాజ్యోతి) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మను చౌదరి నీ మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ పలువురు కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించారు. జిల్లా అభివృద్ధిలో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మూడుచింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేశ్,తుంకి రమేశ్, గడ్డం రమేష్,రామిడి శశిదర్ రెడ్డి, నల్ల శిల్పా యాదగిరి, కొండ నరసింహ, వెంకట్ రెడ్డీ,కీసరి భానుచందర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,జూన్ 15,(ప్రజాజ్యోతి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి గా నియాకమైన వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయం లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



ఉన్నారు.అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుంది అని,సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి,సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు

జగిత్యాల టౌన్, జూన్ 15,(ప్రజాజ్యోతి)





సోమవారం రోజున ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో స్థానిక పట్టణ నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో గుమ్మల రోహిత 466/470 రాష్ట్ర స్థాయి లో మూడవ ర్యాంకు,బోరుగల్ల హంసిక 465/470, బైపిసి ఫస్ట్ ఇయర్ లో సాంబారి హిమవర్షిని 433/440, గంప ఇక్షిత 430/440 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులను కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్,అధ్యాపకులు అభినందించారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల టౌన్,జూన్ 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా



సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## క్రీడా మైదానం కొరకు 5 ఎకరాల స్థలం మంజూరు...

- స్థలాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూన్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీడాకారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు క్రీడాకారులు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు క్రీడా మైదానం మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు.అందులో భాగంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద క్రీడా మైదానం కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం

- ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ లు అందజేత
- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు

మెట్ పల్లి ప్రతి నిధి,జూన్16,ప్రజా జ్యోతి:

జర్నలిస్టుల భద్రత కొరకు ఇన్సూరెన్స్



చేయించడం అభినందనీయం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించగా ఆ పాలసీ బాండ్లను సోమవారం రోజు డాక్టర్ రఘు చేతుల మీదుగా జర్నలిస్టులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ ....జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం ఎంతో అభినందనీయం అని, ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉన్న విలేకరులకు ప్రభుత్వం ద్వారా కూడా అందవలసిన సహాయ సహకారాల కోసం నేనెప్పుడూ పాటు పడుతా అని డాక్టర్ రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, అఫ్రోజ్, బాశెట్టి హరీష్ విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఆగ సురేష్,ఏసవేని గణేష్ ,ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జూన్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న



వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## భక్తుల పాలిట కొంగు బంగారం శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి

**ధార్మిక , ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ సాయి దేవాలయము**

**ఈనెల 18న దేవాలయ వార్షిక మహోత్సవ వేడుకలు**

కరీంనగర్ బ్యూరో, జూన్ 16, (ప్రజాజ్యోతి)

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా



విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉ ంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శు భమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హెూమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకి మండల స్థాయిలో క్రీడా పోటీలు

జూన్18న సిరిసేడు పాఠశాలలో నిర్వహణ

ఇల్లందకుంట,జూన్16( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ప్రైమరీ పాఠశాలలో 3వ తరగతి పూర్తి అయి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ (కరీంనగర్. ఆదిలాబాద్ . హైదరాబాద్ హాకింపేట )లో ప్రవేశం కొరకు వివిధ సామర్థ్య పోటీలను సిరిసేడు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కు జూన్ 18న వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి రాములు ఒక ప్రకటనలో తెలిపారు.2016 సెప్టెంబర్1 నుండి 2017 ఆగస్టు31 లోపు జన్మించిన వారై ఉండాలని అన్నారు. పేరు నమోదు కోసం ఇల్లందకుంట లోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఆన్లైన్లో పేరు నమోదు చేయించుకోని 18 జూన్ 2025 బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఇట్టి సామర్థ్య పోటీలు విద్యార్థులకు నిర్వహించబడునని అన్నారు.. ఉ దయం 9 గంటలకు రిపోర్ట్ చేయలని తెలిపారు. మరిన్ని వివరాలకు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి.సత్యనారాయణ ని 9440458494 మొబైల్ కి సంప్రదించాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన



విద్యార్థులకు, జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించిన అనంతరం క్రీడా పాఠశాలలో అడ్మిషన్ కి ఎంపిక చేస్తారని మండల విద్యాధికారి రాములు తెలిపారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల భారం

తల్లిదండ్రుల ఆందోళనలు

**ప్రొపెసర్ డాక్టర్ గంప విజయ కుమార్**

జగిత్యాల, జూన్16,ప్రజాజ్యోతి:

నేటి సమాజంలో విద్య విలువ ఎంతగానో పెరిగినప్పటికీ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల భారంగా మారింది. నగరాల్లోనే కాదు, పట్టణాలు, గ్రామాల వరకు ఫీజుల వృద్ధి మోత మోగిపోతోంది. దీనివల్ల సాధారణ మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయి.

**ప్రస్తుత పరిస్థితి:**

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మెరుగైన విద్య, ఆధునిక పాఠ్యపద్ధతులు, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్, ఎలక్ట్రానిక్ లెర్నింగ్ పద్ధతుల పేరుతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా కంప్యూటర్ ఫీజు, ల్యాబ్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, యాన్యువల్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫండ్స్, స్పెషల్ కాంపిటిషన్ ఫీజులు కూడా చేరిపోతున్నాయి.

అదనంగా యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ప్రాజెక్ట్ వర్క్ పేరుతో కూడా వేర్వేరు సంస్థల వద్ద భారీ ఖర్చులు ఉ ంటున్నాయి.

**తల్లిదండ్రుల ఆందోళనలు:**



వృద్ధిచెందని జీతాలు %–% పెరుగుతున్న ఫీజులు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై నమ్మకం తగ్గిపోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరి అవుతున్నాయి.

ఒక్కో పిల్లవాడి విద్య కోసం సంవత్సరానికి 30,000 నుంచి 2 లక్షల వరకు ఖర్చవుతోంది.

చాలామంది తల్లిదండ్రులు బ్యాంకు లోన్లు తీసుకొని పిల్లల ఫీజులు చెల్లించాల్సి వస్తోంది.

కాలపట్టకే కట్టని పీపీఆర్‌లు, ప్రాజెక్ట్‌లు పేరుతో అదనపు ఖర్చులు.

**ప్రైవేట్ విద్యా సంస్థల వాదనలు:**

అధునాతన వసతులు, ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణమైన విద్య అందించాలంటే ఖర్చు తప్పదని వాదిస్తున్నారు.

స్టాఫ్ సేలరీలు, భవన రీన్యువల్స్, టెక్నాలజీ అప్డేట్స్ వంటి వాటికి ఎక్కువ పెట్టుబడి అవసరం అంటున్నారు.

రాబోయే పోటీ ప్రపంచానికి పిల్లలను సిద్ధం చేయడమే లక్ష్యమని వివరణ ఇస్తున్నారు.

ప్రభుత్వ చర్యలు %–% పరిమితి ఏమీ లేదు?

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఫీజు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసినా, వాటి ప్రభావం తక్కువగా ఉంది.

కొత్త పాఠశాలలు రిజిస్ట్రేషన్ సమయంలో ఫీజు ప్రకటన చేయాలి అనే నిబంధనలున్నా, తరచూ అవి ఉ ల్లంఘించబడుతున్నాయి.

ఫీజులపై పారదర్శకత లేకపోవడం, మానవ హక్కుల ఉ ల్లంఘనలుగా మారే ప్రమాదం.

**పరిష్కార మార్గాలు:**

1. ఫీజు నియంత్రణ చట్టం మరింత బలంగా అమలు చేయాలి.
2. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత మెరుగుపర్చాలి.
3. ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో స్పష్టమైన ఫీజు వివరాలు ప్రకటించాలి.
4. తల్లిదండ్రులకు ఫీజుల విభజన వివరాలు అందించాలి.
5. మిడిల్ క్లాస్, పేద కుటుంబాలకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాలు అమలు చేయాలి.
6. ప్రత్యేకంగా తల్లిదండ్రుల సంఘాలు ఏర్పాటు చేసి, పాఠశాలలతో చర్చలు జరిపే విధానం తీసుకురావాలి.

**తల్లిదండ్రుల బాధలు %–% చిన్న పిల్లల భవిష్యత్తు గురించిన భయం:**

తల్లిదండ్రులు పిల్లలకు మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలని ఆశపడుతారు. కానీ వారి ఆర్థిక స్థితి రోజురోజుకు దెబ్బతింటోంది. ఫీజు భారంతో అప్పుల్లో కూరుకుపోతున్నారు. కొందరైతే ఇతర అవసరాలు త్యజించి పిల్లల చదువు కోసం పరితపిస్తున్నారు.

**ముగింపు:**

విద్య హక్కు, అది అందరికీ అందుబాటులో ఉండాలి. విద్యా సంస్థలు లాభాల యంత్రాలుగా మారకూడదు. ప్రభుత్వం, విద్యా సంస్థలు, తల్లిదండ్రులు కలిసి దీనికి పరిష్కారం కనుగొనాలి. లేదంటే రానున్న రోజుల్లో “విద్య పేదలకు దూరమైన కల” అయిపోనుంది.

## అనారోగ్యంతో బాధపడుతున్న బిజెపి నాయకున్ని పరామర్శించిన నాయకులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లలమర్రి రాములు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు బాధితున్ని బిజెపి



పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ యు కుమార్ పలువురు బిజెపి నాయకులతో కలిసి సోమవారం రోజున పరామర్శించారు వీరి వెంట బిజెపి నాయకులు కారు పాకల శంకర్ పూరెళ్ళ దిలీప్ దాసరి కృష్ణ సముద్రాల శ్రీనివాస్ గరిగంటి రామకృష్ణ శ్రీధర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ కు ఘనసన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16:

జమ్మికుంట పట్టణానికి నూతనంగా సిఐ గా బాధ్యతలు తీసుకున్న రామ కృష్ణను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈయన వెంట పెగడపల్లి మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ తదితరులు ఉన్నారు



## పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి: రఘునాథ పాలెం మండల పరిధిలోని శివాయి గూడెం గ్రామం లో నాయకులు భూక్యా బాలాజీ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న





పిల్లలకు పుస్తకాలు, బ్యాగ్ పంపిణీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్,చేతుల మీదుగా పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి డాక్టర్ తుమ్మల యుగంధర్, మాట్లాడారు స్కూల్ లో ఉన్న పలు సమస్యలు వివరించగా వీటిని తక్షణమే పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు , జిల్లా కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సేవా దల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ ఆశ్రిఫ్,కుక్కల మహేష్,బానోత్ జ్యోత్స్న, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు మద్దతుగా..

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి ఈ-పార్ములా కేసులో విచారణకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల నాయకులు బీఆర్ఎస్



నేతలు భారీగా కదిలివచ్చారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ కి చేరుకొని కేటీఆర్ కు సంఘీభావం తెలిపారు.

కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శునకాందాన్ని పొందుతూ బిఆర్ఎస్, శ్రేణులు జైళ్ళు కు పంపటానికి కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం. అని ఏసీబీ విచారణకు వెళుతున్నందుకు నిరసనగా రామారావు మద్దతుగా ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల నాయకులు మాజీ మంత్రి వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్, తో కలసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కేటీఆర్ మద్దతు తెలపటం జరిగినది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరు నాయక్, మండల వైస్ మాజీ ఎంపీపీ గుత్తా రవి, ఆత్మా కమిటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు మధంశెట్టి హరిప్రసాద్, మర్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొంటె ముక్కుల వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ లు మెంటెం రామరావు,చెరుకూరి ప్రదీప్,మండల రైతు మాజీ కన్వినర్ దొంతు సత్యనారాయణ,పాల్గొనటం జరిగినది.

## సింగరేణి డైరెక్టర్ ను కలిసిన ఏఐటియుసి నేతలు


ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ (పా) గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రు ను సోమవారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్



యూనియన్ ఆద్వర్యంలో సెంట్రల్ కమిటీ, ఇల్లందు బ్రాంచ్ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. సంస్థ పురోభివృద్ధి కొరకు కలిసి పనిచేద్దామని, ఇల్లందు జెకె ఓసి బొగ్గు తీసే పనులు సింగరేణి చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, నాయకులు దాసరి రాజారాం, వైవీ రావు, రాంగోపాల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దండెం పై దుస్తులు అరేయ్ బోయి విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

టేకులపల్లి,జూన్16,ప్రజాజ్యోతి: విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామపంచాయతీ రేగుల తండా లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.. రేగుల తండా గ్రామానికి చెందిన తేజావత్ కిషన్ (56) స్నానానికి వెళ్లి బట్టలను ఇనుప దండంపై ఆరేశాడు . దండేనికి విద్యుత్ సరఫరా కావడంతో





కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే చనిపోయాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. సోమవారం ఉదయం చుట్టుపక్కల వాళ్ళు చూసేసరికి కిషన్ మృతిచెందిపడి ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని పరిశీలించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు



రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసాలు

### ప్రైవేట్ స్కూల్ వద్దు, శారీరక పోషణతో పాటు విద్యాబుద్ధులు నేర్పించే అంగన్వాడి ముద్దు

### తిరుమలాయపాలెం అంగన్వాడి ప్రాజెక్ట్ సిడిపిఓ యం కవిత

తిరుమలయపాలెం, జూన్ 16, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల పరిధిలోని తెట్టెలపాడు గ్రామంలోని అంగన్వాడి మూడవ సెంటర్లో సిడిపిఓ ఎం కవిత ఆధ్వర్యంలో సోమవారం 30 నెలలు నిండిన చిన్నారులకు ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు, కిచెన్ గార్డెన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 30 నెలలు నిండిన చిన్నారులను తప్పకుండా అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లులను కోరారు. అంగన్వాడీలలో పోషణతో పాటు, ప్రీ స్కూల్ బుక్స్ ద్వారా పిల్లల మేధస్సును పెంచే విధంగా ఆటపాటలు, కథలతో ఒత్తిడి లేని విద్యను అంగన్వాడి సెంటర్లలో అందించడం జరుగుతుందని, చిన్నారులకు అందించే సేవలను వివరిస్తూ బుక్స్ రాక్, డ్రాయింగ్ టేబుల్స్, పిల్లలు కూర్చోవడానికి మ్యాట్స్ పిల్లలకు సమకూర్చే సదుపాయాలను గూర్చి వివరించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ గురించి వివరిస్తూ ప్రతి అంగన్వాడి సెంటర్ వద్ద ఆకుకూరల మొక్కలను పెంచాలని, ఆకుకూరల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో



సిడిపిఓ యం కవిత, సూపర్వైజర్ యం సావిత్రి, యుపిఎస్ హెచ్ఎం కె లాలయ్య, ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, ఆశా కార్యకర్త చిర్ర నరసమ్మ, అంగన్వాడీ టీచర్లు యన్ రమాదేవి, యం మంగతాయమ్మ, జె అప్పమ్మ, అంగన్వాడి హెల్పర్ యం లలిత, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం:ఐ ఎన్ టి యు సి

టేకులపల్లి,జూన్16,ప్రజాజ్యోతి : కే ఓ సి లో నిర్వహించిన ఐఎన్టియుసి గేటు మీటింగ్ భూక్య నాగేశ్వరరావు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధు లు సెంట్రల్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు,జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు పాల్గొని.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం కార్మికుల హక్కులను సాధించడంలో పూర్తి గా వైఫల్యం చెందిందని అందుకే ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఐఎన్టియుసి యూనియన్ నిరంతర కృషి చేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా మారుపేర్ల మార్పు సమస్య పరిష్కార దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వారు వెల్లడించారు. దీనిపై మినిమం వేస్ బోర్డు కమిటీ చైర్మన్ , యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ,నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తూ వారి ఆధ్వర్యంలోరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసి సింగరేణిలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు .అనేక సంవత్సరాలుగా పరిష్కారం లేని మారుపేర్ల మార్పు సమస్య తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , కోల్‌బెల్ట్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , జనక్ ప్రసాద్ ప్రత్యేక కృషితో, కార్మికుల పట్ల అనేక అనుకూల నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. అలాగే ఇల్లందు ఏరియాను కాపాడుకోవడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు.అదే సమయంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేయించే బాధ్యతను తీసుకుంటుందని, కొంతమంది సంఘాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, మహిళా సోదరీమణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం ఐ ఎన్ టి సి యూనియన్ పిట్ కమిటీ తీర్మానం చేసిన పేర్లను కమిటీ సభ్యులుగా సెంట్రల్ కమిటీ సభ్యులు ప్రకటించడం జరిగింది, హెచ్ ఓ యం గా పనిచేస్తున్న కోసూరి సత్యనారాయణ ని పిట్ సెక్రటరీ గా,అజ్మీరా ఉపేందర్ ని ఇల్లందు ఏరియా చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ గా వీరిద్దరి పేర్లను సెంట్రల్ కమిటీ సభ్యులు గేట్ మీటింగ్ నందు ప్రకటించడం జరిగింది,ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా సెంట్రల్ కమిటీ నుండి త్యాగరాజన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ , జనరల్ సెక్రటరీ, మహబూబ్ , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, తోట వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ ఇల్లందు ఏరియా ఐ ఎన్ టి యు సి కమిటీ నుండి రాకం అశోక్ కుమార్ , ఎక్స్ పిట్ సెక్రటరీ (జే ఎం ఓ)కల్లోజీ రాంబాబు ,బ్రాంచ్ సెక్రటరీ, గుగులోత్ బాసు , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ,మహిళా సోదరిమనీ శారదా, శ్రీనివాస్ ,సేఫ్టీ కమిటీ మెంబర్ రాజకుమార్,బావుసింగ్ , మైన్స్ కమిటీ మెంబర్ ,కార్మికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మిస్ట్ లో ముగిసిన హేమోటెక్ సింగపూర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో హెమోటెక్ సింగపూర్ కంపెనీ తో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రాం సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమం జూన్ 9న ప్రారంభమై కంపెనీ ట్రైనర్ హరితమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న సిఎస్సి, ఏఐఎంఎల్ విద్యార్థులకు ఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు పైథాన్,ఏఐ మిషన్ లెర్నింగ్,డేటా సైన్స్ లో చాలా తక్కువ సమయంలో అత్యంత నైపుణ్యంతో కూడిన ప్రాజెక్టుల రూపకల్పన



నేర్పించామనిఅన్నారు. విద్యార్థులకు ఐటి,సాఫ్ట్వేర్ ఇండస్ట్రియల్ కోర్సులకు సమాంతరంగా నేర్పించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సంపాదించుకునే అవకాశం ఉంది అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రాములు పెట్టడం వల్ల విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటారని, టెక్నికల్ గా ఉండేందుకు అవకాశం ఉంటుందని, భవిష్యత్తులో స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కంపెనీ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఏ బి శ్రీనివాసరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ఎం వి రామచంద్రారావు, సిఎస్సి విభాగాధిపతి మారేశ్వరరావు, వర్క్ షాప్ కన్వీనర్ రాజా జాకబ్,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాసరి దివాకర్ రెడ్డి సేవలు అమోఘం: ఎంఈఓ

### విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

సత్తుపల్లి, జూన్16(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో గల యుపిఎస్ పాఠశాల నందు డాక్టర్ దాసరి దివాకర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ ,కంబాక్స్ లను



ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా గుడిపాడు దుర్గారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు దుర్గా మెడికల్స్ గుడిపూడి గాంధీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కోసం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు ప్రోత్సహించేందుకు పెద్దల సహకారం అమోఘమైనదని, నిరుపేద విద్యార్థులకు వారి సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని, పాఠశాలకు వారి సహాయ సహకారాలు కచ్చితంగా అవసరమని తెలియజేశారు. ఇలాంటి సేవలు విద్యార్థులు ఉపయోగించుకొని,మంచిగా చదవాలని,దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నవీన్, సత్యవతి,సంధ్యారాణి, సృజన,వినీత,కుమారి, నరసింహారావు,మౌనిక, మధుసూదన్,రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి

ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి: ప్రతి ఒక్కరూ వారి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ డిఈ మురళి, డిఆర్డిఏ టెక్నికల్ అసిస్టెంట్ రాజు లు సూచించారు. సోమవారం పట్టణంలో పలు ఇంకుడు గుంతలను జలశక్తి అభియాన్ టీమ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో 155 ఇంకుడు గుంతలు తవ్వించడం జరిగిందని, అలాగే ఇంటి యజమానులను ప్రోత్సహించి కొందరి చేత సొంతంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేయించడం జరిగిందని పేర్కొన్నారు. అట్టి ఇంకుడు గుంతలను జలశక్తి అభియాన్ సైట్ లో నమోదు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

మొదటిపేజీ తరువాయి..

ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.




# నేటినుంచే రైతుభరోసా

మొదటిపేజీ తరువాయి..

రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు.

పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు.

రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకో లేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

మొదటిపేజీ తరువాయి..

తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

మొదటిపేజీ తరువాయి..

మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.
















Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967